విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 09, ఆగష్టు 2024

విద్యా కమిటీ ఎన్నికల్లో సీపీఐ పట్టు

- ఎన్నికైన వారిని అభిందించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - డోన్ : పట్టణంలోనే గర్ల్స్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 15 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ 15 మంది సభ్యులు చైర్మన్ వైస్ చైర్మన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. సీపీఐ తరవున ఆర్ రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందిరాంపల్లి గ్రామ స్కూల్ చైర్మన్గా కున్నూరు రంగస్వామి సీపీఐ తరఫున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా చనుగోండ్ల గ్రామ ఉర్దూ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా షేక్ బరాయి, వైస్ చైర్మన్గా షేక్ యశ్వంత్ సీపీఐ తరఫున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు, 16వ వార్డు కౌన్సిలర్ పి.సుంకయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి బి.నారాయణ, సీపీఐ మండల సహాయ కార్యదర్శిలు వరదరాజులు, హుస్సేన్ పీరా, నాయకులు రామ్మోహన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్దులు ఎన్నికైన వారిని అభినందించారు.

ఎంవీ రమణ మృతికి సీపీఐ జిల్లా సమితి ఘన నివాళి

విశాలాంధ్ర - నంద్యాల : అనంతపురం సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎంవీ రమణ భౌతిక కాయానికి గురువారం అనంతపురంలో నంద్యాల జిల్లా సమితి తరుపున సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజ నేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, నబిరసూల్, ఏపీజీఎస్ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యాలయం వద్ద నుండి మెడికల్ కళాశాల వరకు జరిగిన అంతిమయాత్రలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంవీ రమణ విద్యార్థి దశలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో సాగిన ఉద్యమానికి కన్వీనర్గా పని చేశారన్నారు. కళ్యాణదుర్గం ఏరియా పార్టీ కార్యదర్శిగా, అనంతరం జిల్లా పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి మహిళా రైతు విద్యార్థి యువజన శ్రామిక మహిళ రైతు సమస్యలపై అవిశ్రాంతంగా పోరాటాలు నిర్వహించారన్నారు. ముఖ్యంగా కరువు, వలసలు, ఆత్మహత్యలకు నిలయంగా ఉన్న రాయలసీమకు కృష్ణా జలాలు మళ్లించాలని సాగిన పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. ఎంవీ రమణకు ఉమ్మడి కర్నూల్ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలైన స్వామిరెడ్డి, చదువుల రామయ్య, డోన్ తాలూకా సీపీఐ నాయకులు నక్కి రామన్నలతో ఎంతో అవినాభావ సంబంధం ఉన్నదన్నారు. కమ్యూనిస్టు విలువలకు, నిస్వార్థం నిరాడంబరత, నిబద్ధత నిబద్ధత, అంకితభావం నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు గెలిచిన ఆదర్శమూర్తి అన్నారు. తన మరణానంతరం పార్థివ దేహం పదిమందికి ఉపయోగపడాలన్న సంకల్పంతో మెడికల్ కళాశాలకు దేహాన్ని దానం చేసి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు.

ఎస్డీఆర్ స్కూల్ యాజమాన్యంకు వత్తాసు పలుకుతున్న డీఈవో : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: ఎస్డిఆర్ స్కూల్ యాజమాన్యంకు డీఈఓ సుధాకర్ రెడ్డి వత్తాసు పలుకు తున్నారని ఎస్డిఆర్ పాఠశాల గుర్తిం పును రద్దు చేయాలని డీఈఓ కార్యా లయం ఎదుట శుక్రవారం ధర్నా చేపడు తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ ఫాయిజన్ ఘటనకు కారణమైన ఎస్డిఆర్ స్కూల్ చైర్మన్పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఫుడ్ ఫాయిజన్ ఘటన జరిగి వారం రోజులు కావస్తున్న ఉన్నతాధికారులు ఎస్డిఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారులు స్కూల్ యాజమాన్యంతో కుమ్మక్కయ్యారా, లేక చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎంఈఓ, ఆర్డిఓను స్కూల్ లోపలికి రాకుండా ఆపిన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఏసీ క్యాంపస్ అంటూ విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేసిన ఎస్డిఆర్ స్కూల్ యాజమాన్యం తుతూ మంత్రంగా చిన్న రూంలో చిన్న ఏసీ ఇరుకు ఇరుకుగా విద్యార్థులు పడుకునే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలు మాకు వర్తించవు-మేము నిర్ణయించిన ఫీజులే చేలించాలి-అది మా నైజం అంటున్న ఎస్డిఆర్ స్కూల్ యాజమాన్యం ఫీజుల దందాను అరికట్టే అధికారే లేరా అంటూ విమర్శించారు. అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహణ-అపరిశుభ్ర వాతావరణంలో స్కూల్ హాస్టల్ నిర్వహణ చర్యలు తీసుకునేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

పొలంబడి కార్యక్రమం..

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని సంజీవ్ నగర్ తండా గ్రామంలో వరి పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజనేయులు, ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి వరి పంటలో మేలైన యాజమాన్య పద్ధతులపై వరి పంటలో రైతులు పాటించే పద్ధతులను, విత్తన శుద్ధి, పచ్చి రొట్టె ఎరువులు, సమగ్ర సస్య రక్షణ చర్యలు, సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపలని అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

హత్య కేసులో నిందితులు అరెస్టు..

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల డిఎస్ పి.రవీంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షణలో సిఐ షేక్ ఇస్మాయిల్, ఎస్ఐ మల్లికార్జున, సిబ్బంది నాగార్జున రెడ్డి ఇతర ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇటీవల జరిగిన పసుపులేటి సుబ్బరాయుడు హత్య కేసులో టిడిపికి చెందిన బుడ్డారెడ్డి శ్రీనివాస రెడ్డితో పాటు అతని వర్గానికి చెందిన నలుగురు ముద్దాయిలను హత్య కేసులో ఈ రోజు బొల్లవరం మెట్ట వద్ద అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. హత్యకు ఉపయోగించి రెండు కత్తులు, మూడు కట్టెలను, సీజ్ చేశారని, మిగతా ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడానికి ప్రత్యేక బృందాలు పని చేస్తున్నట్లు వారు తెలిపారు. అరెస్టయిన వారిలో బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి, కొరప్రోలు భారత్ రెడ్డి, షేక్ ముజైతుల్లాహ్, కందుల రామా భూపాల్ రెడ్డి, దూదేకుల ఖాసింలు ఉన్నారు.

మండలంలో మోస్తారు వర్షం..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. కొలిమిగుండ్ల, బెలూం, బెలూం సింగవరం, కలువటాల, నాయునిపల్లి తదితర గ్రామాల పరిధిలో వర్షం కురిసింది. ఆ గ్రామాల పరిధిలో వర్షాధారంగా సాగుచేసిన కంది, మొక్కజొన్న తదితర పంటలకు మోస్తారు వర్షం ఊపిరి పోసింది. మూడు వారాలకు పైగా చినుకు జాడ లేక పోవడంతో పంటలు సాగుచేసిన రైతులు ఆందోళన చెందుతున్న దశలో వర్షం పడడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గోరుకల్లు నుంచి జీఎన్ఎస్ఎస్కు నీటి విడుదల

విశాలాంధ్ర-అవుకు: గోరుకల్లు జలాశయం నుండి జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా అవుకు జలాశయంలోనికి నీటిని విడుదల చేసినట్లు ఎస్ఆర్బిసి ఈఈ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం గోరుకల్లు జలాశయం నుండి జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా అవుకు జలాశయానికి 11 వేల క్యూసెక్కులు నీటిని అధికారులు విడుదల చేసినట్లు తెలిపారు. గురువారం సాయంకాలనికి 6000 క్యూసెక్కుల నీరు జలాశయంలోనికి వచ్చి చేరుతుందని అన్నారు. ఎస్సార్బీసీ కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీరు జలాశయంలోనికి వస్తుందని అన్నారు. ప్రస్తుతము అవుకు జలాశయంలో 1.6 టీఎంసీల నీటి సామర్థ్యం ఉందని అన్నారు. శుక్రవారం ఉదయానికి 11 వేల క్యూసెక్కుల నీరు జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా అవుకు జలాశయంలోనికి వచ్చి చేరుకునే అవకాశం ఉందన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరం నందు శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా ప్రభుత్వ శాఖ అధికారులు సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని ఒంటిగుడిసె తాండాలో నేడు శుక్రవారం రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించు వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రమణయ్య గురువారం తెలిపారు. సాయంత్రం 3 గంటలకు ఉచిత వైద్య శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జితో పాటు ఆళ్లగడ్డ భార్ అసోషియేషన్ అధ్యక్షులు, సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

నూతన సీఐగా పి.హనుమంతు నాయక్

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: ఇక్కడ పనిచేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ జయ చంద్ర బదిలీపై వెళ్లడంతో కొవెలకుంట్ల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా పి.హనుమంతు నాయక్ గురువారం బాధ్యతలు చెప్పొట్టాడు. అనంతరం సీఐ మాట్లాడుతూ మండలంలో నాయకులు, ప్రజలు ప్రశాంత వాతావరణం ను అలవాటు చేసుకుని ప్రశాంతంగా జీవించాలని అల్లర్లకు, గొడవలకు కక్షలకు దూరంగా ఉండాలని తెలిపారు. గొడవలు అల్లర్లు సృష్టిసే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలో గురువారం జరిగిన విద్యా కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వెలుగోడు మండలంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్స్19, మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలు 5, ట్రైబల్ ప్రైమరి స్కూల్స్ 2, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 3, కెజిబివి బాలికల పాఠశాల, ఎపి మోడల్ స్కూల్ తో మొత్తం 31పాఠశాలకు ఎన్నికలు జరిగాయి. వెలుగోడు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా ఎస్ కె ఖాదర్ బాష, రేగడ గూడూరు జెడ్పి హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా కొట్టాల దర్గయ్య, వేల్పనూరు జెడ్పి హైస్కూల్ విద్యా కమిటీ చైర్మెన్గా కె.ప్రసాద్, కేజీబివి బాలికల పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా బి.నాగలక్ష్మి, ఏపి మోడల్ స్కూల్స్ విద్యా కమిటీ చైర్మన్గా సునీత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంఇఓ నాగబ్రాహ్మయ్య తెలిపారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం మహిళలు నాగులచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వేరే బ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద ఉన్న నాగుల కట్టవద్ద, సెంటర్లో ఉన్న నాగులు కట్ట వద్ద, పుట్టల వద్ద నాగుల చవితి పర్వదినం సందర్భంగా మహిళలు వేకువజామున నుంచి బారులు తీరారు. సాంప్రదాయబద్ధంగా నువ్వులతో తయారుచేసిన పిండి పదార్థాలను, చీర సారేను సమర్పించి పూజ కార్యక్రమాలు నిర్వహించి పాలు పోశారు.

వక్ఫ్ బిల్లును పార్లమెంట్లో వ్యతిరేకించాలి

విశాలాంధ్ర - నంద్యాల : వక్ఫ్ చట్ట సవరణల బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించాలని వైపిసి పార్లమెంటు సభ్యు లను ఆదేశించాలని వైపిసి అధినేత, మాజి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని నంద్యాల ముస్లిం ప్రజా సంఘాలు ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది. స్థానిక క్రాంతి రేఖ గ్రంథాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వేదిక కన్వినర్లు షేక్ అబ్దుల్ సమద్, ఎస్.ముహమ్మద్ అబులైస్ మాట్లాడుతూ దేశంలోని 30 వక్ఫ్ బోర్డుల పరిధిలో 9.4 లక్షల ఎక రాలు ఉన్నాయని, వీటి విలువ 1.2 లక్షల కోట్లుగా ఉన్నదని, ఈ ఆస్తిని ముస్లిం బీదల సంక్షేమం కోసం ఉద్దేశించి నదని, ఈ ఆస్తిని హస్తగతం చేసుకోవడానికి బిజెపి కుట్ర పన్నుతున్నదని, కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు జడ్జిలతో గాని ముస్లిం పర్సనల్ లా బోర్డుతో, చర్చించకుండా ఏకపక్షంగా వక్ఫ్ బోర్డు చట్టంలో 44 సవరణలు ప్రతిపాదిస్తూ లోక్ సభ, రాజ్యసభల్లో ఈ బిల్లును ప్రవేశ పెట్టేందుకు సిద్ధమైందని, ఈ బిల్లు వక్ఫ్ చట్టాన్ని నిర్వీర్యం చేసి, దాన్ని అటానమస్ స్టేటస్ కు విఘాతం కల్పించి, ఇప్పటికే దేశవ్యాప్తంగా అన్యాక్రాంతమైన, కబ్జా చేసుకున్న వారికి ప్రయో జనం చేకూర్చేలా ఉన్నదని, దీని వల్ల దేశవ్యాప్తంగా ముస్లింలకు విపరీతమైన నష్టం కలుగుతుందని, కాబట్టి మాజీ ముఖ్యమంత్రి, వైపిసి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తమ వైపిసి పార్టీ పార్లమెంట్, రాజ్యసభ సభ్యులకు ఈ బిల్లును వ్యతిరేకించాలని ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మస్తాన్, అబూబకర్ సిద్ధికి, ఇన్సాఫ్ బాబాఫక్రుద్దీన్, జమాతే ఇస్లామి ఫయాజ్, యూనూస్, షఫీ,ఇమాముల సంఘం నాయకులు మౌలానా అబ్దుల్లా, ఫిరోజ్ షా సిద్ధికి తదితరులు పాల్గొన్నారు.

అహోబిలం పాఠశాలల్లో విద్యా కమిటీచైర్మన్ ఎన్నికలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం జడ్పిపి, ప్రాథ మికోన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఉమ్మడి జిల్లాల టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు, టీడీపి నాయకులు ఎస్ ల్ రమణ, పెనుగొండ,వీరభద్రుడు, గంగాధర్, సానే, అంజి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు గురువారం నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా చైర్మన్ లు గా గూడూరు లక్ష్మీ నరసయ్య, పెనుగొండ లక్ష్మీదేవి వైస్ చైర్మన్, సాని శైలజ ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా శ్రీహరి, అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాల చైర్మన్గా ఐ. కులాయమ్మ, వైస్ చైర్మన్ గా పెద్దన్న లు ఎన్నికయ్యారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులు తమను ఎంతో నమ్మకంతో ఎన్నుకున్నందుకు పాఠశాలల అభివృద్ధికి పాటు పడతామన్నారు.

ఒంటివెలగల విద్యా కమిటీ చైర్మన్గా పటాన్ చిన్న ఉసేని

విశాలాంధ్ర - నంద్యాల : గోస్పాడు మండలం ఒంటి వెలగల గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యాశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. విద్యా కమిటీ చైర్మన్గా పటాన్ చిన్న ఉసేని, వైస్ చైర్మన్గా గల్ల సులోచనలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకుడు శీలం భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా కుళాయి ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో రఘురాం తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో పల్స్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఫణీత్ కృష్ణ, ఎంసీపి కోఆర్డినేటర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మాయిపల్లి విద్యార్థులకు బస్సు సౌకర్యం

విశాలాంధ్ర - కొలిమి గుండ్ల : రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలతో మండలంలోని ఉమ్మాయిపల్లి గ్రామ విద్యార్థులకు నూతన బస్సు సర్వీసును తాడపత్రి ఆర్టీసీ డిపో అధికారులు ఏర్పాటు చేశారు. గురువారం నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు ఐవి పక్కిరా రెడ్డి ఇతర నాయకులతో కలిసి నూతన బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐవీ పక్కిరా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మాయిపల్లి, తోళ్లమడుగు, కోరుమానిపల్లి గ్రామ విద్యార్థులు అబ్దుల్లాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు రావడానికి, ఆయా గ్రామాల విద్యార్థులు అనంతపురం జిల్లా తాడపత్రి మండలం తలారి చెరువు సమీపంలోని పెన్నా సిమెంట్ పరిశ్రమలోని పాఠశాలకు రావడానికి ఎంతో ఉపయోగకరమన్నారు. ఆయా గ్రామాల ప్రజలు నూతన బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని తన దృష్టికి తీసుకురావడంతో తాను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళాను అన్నారు. ప్రతిరోజు బస్సు తాడపత్రి నుండి బస్సు చింతాలాయపల్లి మీదుగా ఉదయం ఉమాయపల్లెకు చేరుకుంటుందని, అక్కడి నుండి అబ్దుల్లాపురం వచ్చి అక్కడినుండి పెన్నా పాఠశాల మీదుగా తాడపత్రికి చేరుకుంటుందని, సాయంత్రం పెన్న పాఠశాల మీదుగా ఉమ్మాయిపల్లికు చేరుకుంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్విని చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇటిక్యాల బాల్ రెడ్డి, చింతలయపల్లి జయలక్ష్మి రెడ్డి, గోరుమానుపల్లి ఎంపిటిసి పులి ప్రకాష్ రెడ్డి, కలువటాల భాస్కర్ రెడ్డి, నంద్యాల ప్రసాద్,మొలక గోపాల్ రెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి వేడుకలు

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని పలు గ్రామాలలో గురువారం నాగుల చవితి సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజాము నుంచే ఉపవాస దీక్షలతో ఆలయాలు గ్రామ సమీపంలోని పుట్టల వద్ద పూజా ద్రవ్యాలు పాలు పోసి పూజలు చేశారు. నాగుల చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో సాంప్రదాయబద్ధంగా పిండి వంటలు తో పండుగ చేసుకున్నారు. చెట్లకు ఉయ్యాల వేసుకుని చిన్న పెద్ద తేడా లేకుండా ఊగుతూ పండగ సంబరాలు జరుపు కున్నారు.

నేడు మాజీ సీఎం జగన్ రాక

విశాలాంధ్ర - నంద్యాల : సీతారాంపురం గ్రామంలో హత్య ఘటనలో మృతి చెందిన సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు శుక్రవారం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రానున్నారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించి నంద్యాల పట్టణంలోని ఉదయానంద రెసిడెన్సి నందు గురువారం మధ్యాహ్నం వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథరెడ్డి, వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి, సూర్య నారాయణరెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో టీడీపీ ప్రభుత్వంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలను, నాయకులను టార్గెట్ చేసి దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, మారణకాండలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామరు. సీతారాంపురం గ్రామంలో పోలీసుల సాక్షిగా వైసీపీ మద్దతుదారుడు పెద్ద సుబ్బరాయుడును దారుణంగా హత్యగావించడం, పోలీ సులను బెదిరించడం టీడీపీ నాయకుల బరితెగింపుకు తార్కాణమన్నారు. ఈ దాడులను, హత్యా కాండను ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఖండిచాలని పిలుపునిచ్చారు. వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లా డుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సీతా రాంపురం గ్రామానికి శుక్రవారం రానున్నారని, ఉదయం 10.30 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుండి రోడ్డు మార్గంలో ఆళ్లగడ్డ జాతీయ రహదారి గుండా అయ్యలూరు గ్రామం మీదుగా సీతా రామపురం గ్రామానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకొని, హత్యాకాండలో మృతి చెందిన పెద్ద సుబ్బరాయుడు

కుటుంబ సభ్యులను పరామర్శించి, అటు తర్వాత నంద్యాల చేరుకొని మాజీ ఎంపీ కార్యాలయంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నాయకులతో సమావేశం నిర్వహించి రోడ్డు మార్గంలో నేరుగా ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకొని బయలుదేరతారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు నెలల టీడీపీ పాలన దిగ్భ్రాంతికి గురి చేస్తుందన్నారు. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, టీడీపీ వారు చేస్తున్న దాడుల్లో అనామకులు బలి అవుతున్నారని చెప్పారు.

ప్రశాంతంగా స్కూలు కమిటీ చైర్మన్ ఎన్నికలు

విశాలాంధ్ర-అవుకు: మండలంలో స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి అని మండల విద్యాధికారి శ్రీధర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 32 ప్రాథమిక పాఠశాలలో, 3 ప్రాథమికోన్నత పాఠశాలలో, 13 ఉన్నత పాఠశాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని అన్నారు. పాఠశాల కమిటీ చైర్మన్లను చేతులు ఎత్తే ప్రక్రియ ద్వారా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కొన్ని పాఠశాలల్లో ఎన్నికలు ఏకగ్రీవం కాగా మరికొన్ని పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికలకు ఆయా పాఠ శాలల ప్రధానోపాధ్యాయులే ఎన్నికల అధికారులుగా నిర్వహించారని అన్నారు. **ఆదర్శ పాఠశాల చైర్మన్గా శ్రీనివాసులు :** పట్టణంలోని ఆదర్శ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్గా కుమ్మతి శ్రీనివాసులు, వైస్ చైర్మన్గా లక్ష్మీదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల విద్యాధికారి 2 వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. నూతన చైర్మన్గా వైస్ చైర్మన్గా ఎన్నికైన శ్రీనివాసులు, లక్ష్మీదేవిలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమీమా అభినందించారు.

విద్యా కమిటీ చైర్మన్లుగా ఎంపిక..

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా ఎంపిక చేసినందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి విద్యా కమిటీ చైర్మన్ శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో శ్రీశైల నియోజకవర్గ టిడిపి నాయకులు యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, అబ్దుల్లాపురం బాష సహకారంతో ఆత్మకూరు గవర్నమెంట్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా తన ఎన్నికకు సహకరించిన టీడీపీ నాయకులకు, కృతజ్ఞతలు తెలియజేశారు.

కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని 59 ప్రభుత్వ పాఠశాలల ఎస్ఎంసిలకు ఎన్నికలను అధికారులు నిర్వహించారు. వీటిలో కోటపాడు, ఇటిక్యాల,మీర్జాపురం, పెట్నికోట, కొలిమిగుండ్ల మెయిన్, ఎస్సీ ఎస్ఎంసి చైర్మన్లకు పోటీ జరగగా మిగిలిన వాటికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అన్ని గ్రామాల్లో టిడిపికి చెందిన వారే ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ మెంబర్ల ఎన్నికయ్యారు. పోటి వాటిలో టిడిపి వర్గీల మధ్యనే పోరు జరిగింది.

విద్యుదాఘాతంతో టైలర్ షాప్ దగ్ధం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో రాజు టైలర్ షాప్లో బుధవారం అర్ధ రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో షాపు తోపాటు షాపులో ఉన్న వస్త్రాలు, దుస్తులు, కుట్టు మిషిన్లు కాలిపోయాయి. దీంతో సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టంఉంటుందని షాపు నిర్వాహకుడు షేక్ బాష తెలిపారు. గోవిందిన్నే గ్రామానికి చెందిన షేక్ బాష తన భార్యతో కలిసి గత కొన్నేళ్లుగా పట్టణంలో కుట్టుమిషన్ షాపు నిర్వహిస్తున్నాడు. వస్త్రాలు కుట్టడంతో పాటు చీరలు, దుస్తుల అమ్మకం వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ మధ్యనే షాపును పిఓపి చేయించి ఆధునికరించాడు. బుధవారం రాత్రి విద్యుదాఘాతంతో షాప్ దహనం కావడంతో దీనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న బాష కుటుంబానికి తీవ్రంగా నష్టం వాటిల్లిందని బాధ పడ్డాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలోని కల్వరి కొండ వీధికి చెందిన యువకుడు కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం గ్రామంలో చోటు చేసుకుంది. చంద్రకంటి ప్రసన్న కుమార్ (25) అనే యువకుడు గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడని, వైద్యశాలలో చూపించిన ఫలితం లేక పోవడంతో జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకునే ఆత్మహత్య చేసుకున్నట్లు బ్రాహ్మణ కొట్కూరు ఏఎస్ఐ రఘురామయ్య తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉత్తర నక్షత్రం సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణ శివార్లలోని కాశింతల క్షేత్రం వద్ద ఉన్న అయ్యప్ప స్వామి మూలవిరాట్కి పంచామృతాభిషేకములు నిర్వహించారు. గురువారం అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తర నక్షత్రం సందర్భంగా ఉత్తర శబరిమల అయ్యప్ప స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి, గురుస్వామి, రాజా మాట్లాడుతూ గుడి నిర్మాణ పనులు జరుగుచున్నవని, దాతలు ధనవస్తు రూపేనా సహకరించగలరని కోరారు.

డోన్ తహసీల్దార్గా సత్యదీప్

విశాలాంధ్ర - డోన్ రూరల్: ఎన్నికల అనంతరం బదిలీలలో భాగంగా డోన్లో తహసీల్దార్గా విధులు నిర్వహిస్తున్న మాధవకృష్ణ రెడ్డిని డోను నుండి వైఎస్ఆర్ కడప జిల్లాకు బదిలి చేశారు. డోన్ మండలం నకు తహసీల్దార్గా ఎఫ్ఏసి ఛార్జితో డిప్యూటీ తహసీల్దార్ విధులు నిర్వహిస్తున్న సత్య దీప్ను డోన్ మండల తహశీల్దార్గా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంధర్భంగా సత్య దీప్ గురువారం తహసీల్దార్గా భాద్యతలు చేపట్టారు. భాధ్యతలు చేపట్టిన సత్యదీప్ కు డిప్యూటీ తహసీల్దార్ మధుసుధాకర్, సునీల్ రాజ, డిప్యూటీ తహశీల్దారులు, మండల సర్వేయర్ జగదీష్, తహశీల్దారు కార్యాలయం సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు మల్లారెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, భాస్కర్ నాయుడు, రాజు, సునీల్, గోవిందు, ఖాజా, యునస్, మోహన్ రావు, సూరిబాబు పెద్దక్క, రత్నమ్మలు, గ్రామ సర్వేయర్లు ఉదయ్, దాదా, గిరి, వెంకటేష్, విఆర్ఏలు రామచంద్ర, గోపాల్, చంద్రశేఖర్, నాయుడు తదితరులు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ ఎన్నికలు

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని కోవెలకుంట్ల మండల ఎంఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవెలకుంట్ల మండలంలో మొత్తం 36 ప్రభుత్వం పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఎన్నికలు ఎటువంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగాయాని, సహకరించిన పేరెంట్స్ అందరికి ధన్యవాదములు తెలుపుతూ కొత్తగా ఎన్నికైన చైర్మన్లకు, వైస్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. కోవెలకుంట్ల పట్టణ గాంధీనగర్ ఎంపీపీ పాఠశాలలో పాఠశాల ప్రసానోపాధ్యాయులు ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్, 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా నాగుల చవితి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల వ్యాప్తంగా నాగులచవితి వేడుకలను మహిళలు గురువారం ఘనంగా చేసుకున్నారు. నాగుల చవితిన పుట్టలో పాలు పోస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. సౌభాగ్యానికి, సంతానప్రాప్తికి సర్పపూజ చేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. కుజ, రాహుదోషాలున్నవారు, సాంసారిక బాధలున్న వారికి శుభం కలుగుతుందనే నమ్మకం. తెల్లవారు ఝాము నుండే భక్తులు మంగళకరంగా స్నానమాచరించి పుట్టలో పాలుపోసి నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.

పంట నమోదు పరిశీలన

విశాలాంధ్ర-అవుకు: అవుకు గ్రామంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఆయా గ్రామాలలోని రైతు సోదరులు తమ సాగుచేసిన పంటలను రైతు సేవా కేంద్రాలను సందర్శించి పంట నమోదు చేసుకోవాలని అన్నారు. అన్ని రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సహాయకులు వారి గ్రామాల్లో సాగుచేసిన అన్ని పంటలను సర్వే నెంబర్ భారీగా పరిశీలించి ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఎంవీ రమణ మృతికి సీపీఐ జిల్లా సమితి సంతాపం

విశాలాంధ్ర - కర్నూలు : అనంతపురం జిల్లా సీపీఐ సీనియర్ నాయకులు, సీపీఐ జిల్లా పూర్వపు కార్యదర్శి ఎంవీ రమణ అనారోగ్యంతో మృతి చెందడం సీపీఐకి తీరని లోటని సీపీఐ కర్నూలు జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలుపుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, రాష్ట్ర సభ్యులు కె.జగన్నాథంలు గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలియజేశారు. ఎంవీ రమణ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడిగా పని చేస్తూ, కమ్యూనిస్టు పార్టీలో చేరి కార్మికులు, కర్షకులు, పేద ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం సుదీర్ఘకాలం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రధానంగా అనంతపురం జిల్లాలో పార్టీ బలోపేతం కోసం విశేషంగా కృషి చేశారని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో జరిగిన పోరాటంలో పాల్గొని నాయకత్వం వహించారన్నారు. జిల్లాలో పేద ప్రజలకు సాగుభూములు, ఇంటి స్థలాల కోసం జరిగిన అనేక భూపోరాటాలకు నాయకత్వం వహించి పేదలకు భూములు పంచిన చరిత్ర ఆయనకు ఉన్నదని, తుది శ్వాస వరకు నిజాయితీ, నిబద్ధతతో కూడిన కమ్యూనిస్టుగా భావితరాలకు ఆదర్శంగా ఆయన జీవితాన్ని కొనసాగించారన్నారు. ఆయన మృతి పార్టీ,ప్రజాసంఘాలకు తీరని లోటని, ఆయన సేవలను జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, రాష్ట్ర సభ్యులు కె.జగన్నాథంలు కొనియాడారు.

జిల్లా జడ్జీగా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా కబర్తి గురువారం పదవి బాధ్యతలు జిల్లా ఇన్చార్జి ప్రభావతి నుంచి బాధితులు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా నుంచి కర్నూల్ జిల్లాకు ప్రధాన న్యాయ మూర్తిగా బాధితులు చేపట్టారు. కర్నూలు నగరంలో ఉన్న న్యాయ మూర్తులు, కోర్టు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు.

సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : భారతదేశంలో అసమానతలులేని సమ సమాజ స్థాపన చేయడమే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని, ఆ వైపున సీపీఐ కార్యకర్తలు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ ఓర్వకలు మండల 4వ మహాసభ నిర్వహించారు. మొదటగా బస్టాండ్ నుండి పొదుపు భవన్ వరకు వందలాదిమంది సీపీఐ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పొదుపు భవన్‌లో జరిగిన మహా సభ సీపీఐ మాజీ మండల కార్యదర్శి పి.దస్తగిరి అధ్యక్షతన జరిగింది. ఈ మహసభ నుద్దేశించి గిడ్డయ్య మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ ఆర్థిక సమానతలు పెరిగిపోతున్నాయని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అంబాని, ఆదానీలకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాని ఆసియా ఖండంలోనే అత్యంత సంపన్నుడుగా ఎలా ఎదిగాడని ఆయన పాలకులను ప్రశ్నించాడు. ఇలా దేశంలో సంపన్నులు పెరిగిపోతున్నప్పటికీ మరొక పక్క అత్యధిక పేదల ఉన్న దేశాల లిస్టులో భారతదేశం చిట్టచివరి నిలిచిందని, దీనికి కారణం పాలకులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలకులు

కార్పొరేట్ శక్తులకు సేవలు చేయడం మనీ వారికి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు మేలు జరిగే విధంగా పాలకులం విధానాలు ఉండాలన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు మండలాన్ని పారిశ్రామిక హబ్బుగా చేస్తామని మాయమాటలు చెబుతూ రైతుల నుండి భూములు లాక్కుంటున్నారు తప్ప సరైన అభివృద్ధి చూపడం లేదన్నారు. గుట్టపాడు గ్రామంలో పరిశ్రమల అభివృద్ధి కోసం రైతులు వారి జీవనాధారమైన భూములు ఇస్తే ప్రభుత్వాలు మాత్రం పూర్తిస్థాయిలో ఇప్పటివరకు భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఎవరికైతే నష్టపరిహారం అందలేదో ఆ రైతులను గుర్తించి టీడీపీ ప్రభుత్వమైన నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఓర్వకల్లులో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకి అధిక శాతం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు మహేష్, శ్రీనివాసరావు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, మహిళా సమైక్య జిల్లా నాయకులు సులోచనమ్మ, నాగేంద్రమ్మ సీపీఐ మండల నాయకులు సుధాకర్, మహబూబ్ బాష, వలి, రమేష్, బాల రంగస్వామి, సుంకులయ్య, చంద్ర, రాజు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక : మహాసభ అనంతరం సీపీఐ ఓర్వకల్లు మండలం నూతన కమిటీని ఎన్నుకున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. మండల కార్యదర్శిగా ఆవుల రమేష్, సహాయ కార్యదర్శిగా పి.సుధాకర్, కార్యవర్గ సభ్యులుగా మహబూబ్ బాష, సుంకులయ్య, మహమ్మద్, చంద్ర, బాల రంగస్వామి, చిన్న సుంకన్న, రాజు, వలి,మండల సమితి సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు.

క్రమం తప్పకుండా హాజరు కావాలి..

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్‌టీ నాయక్ గురువారం సూచించారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో తరగతులు జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. తరగతి గదులతో పాటు వివిధ ల్యాబ్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలుగుతూ భవిష్యత్తుకు బాటలో వేసుకోవాలని ఆకాంక్షించారు. హాస్టల్ నిర్వహణకు మెరుగుపరచడంలో భాగంగా వివిధ చర్యలు తీసుకుంటామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య సి.విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిటీ ఎన్నికల్లో ఉద్రిక్తత..

విశాలాంధ్ర-మంత్రాలయం: బూదూరు గ్రామంలో విద్యా కమిటీ ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తల టిడిపి కార్యకర్తలుమధ్య ఘర్షణ చోటు చేసుకుంది. గురువారం బూదూరు గ్రామంలో విద్యా కమిటీ ఎన్నికల్లో భాగంగా వైసీపీ కార్యకర్తపై టిడిపి కార్యకర్త రాయితో దాడి చేసిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు శాంతి భద్రతలో భాగంగా మంత్రాలయం పోలీసులు భారీగా మోహరించి, ఇరు వర్గాలను నచ్చజెప్పి అక్కడి నుంచి స్కూల్ విద్యార్థులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇరు వర్గాల కార్యకర్తలకు నచ్చజెప్పారు.

ఒక్క రూపాయికే కేజీ బియ్యం..

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాలలోని హాస్టల్ విద్యార్థులకు ఒక్క రూపాయికే కిలో బియ్యం సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాలలో హాస్టల్లోని విద్యార్థులకు నెలకు అవసరమైన బియ్యాన్ని కేజీ రూపాయకే కొనేందుకు ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్: 7, ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు పౌర సరఫరాల శాఖ ద్వారా కేజీ బియ్యం రూ.45.50 పైసలకు కొనుగోలు చేయడం జరిగింది. ఈ జీవో విడుదల వల్ల ఒక్క రూపాయికే కిలో బియ్యం కొనడం వలన మిగులుతున్న మొత్తంతో హాస్టల్లో ఉన్న సుమారు 706 మంది విద్యార్థిని విద్యార్థులకు మరింత పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందజేయ వచ్చని సిల్వర్ జూబ్లీ కళాశాల అధ్యాపకులు పేర్కొంటున్నారు.

పోటెత్తిన భక్తులు..

విశాలాంధ్ర - మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనమంత్రాలయం శ్రీ రాఘవేంద్ర దర్శనార్థమై వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు వేల సంఖ్యలో శ్రీ రాఘవేంద్ర స్వామిని గురువారం దర్శించుకున్నారు. గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి శ్రీ మఠం పీఠాధిపతి విశేష పూజలు నిర్వహించారు అనంతరం రాత్రి 7:30 సమయంలో బంగారు వెండి రథోత్సవాలపై శ్రీ ప్రహ్లాదరాయుల విగ్రహాన్ని ఉంచి బృందావనం చుట్టూ భక్తుల మధ్య రథోత్సవాన్ని కనులు పండగగా నిర్వహించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలసిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - కర్నూలు క్రైం : జిల్లా నూతన ప్రధాన న్యాయమూర్తి జి.కబర్డీ ని గురువారం జిల్లా కోర్టులో కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. పెండింగ్ కేసులను తగ్గించడానికి, లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యే విధంగా న్యాయశాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేసి బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయటంపై చర్చించారు. బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం అందించేలా, పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో స్కూల్ ఎన్నికలు

విశాలాంధ్ర - వెల్దుర్తి: మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్, మండలపరిషత్ హైస్కూల్తోపాటు కస్తూరిబా గాంధీ విద్యాలయం, గురుకుల పాఠశాలలోగురువారం ప్రశాంత వాతావరణంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ విద్యాసంస్థల్లో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బందిసహకారంతో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో చైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల, హైస్కూల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, టీడీపీ, నాయకులుయ పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో బుల్లితెర నటుడు

విశాలాంధ్ర - మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై గురువారం సినీ నటుడు విక్రమ్ గౌడ్ మంత్రాలయం చేరుకున్నారు. మొదటగా గ్రామ దేవత మాంచాలమ్మను దర్శించుకొని, తదనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు.

మూడు పాఠశాలల్లో వామపక్ష వైస్ చైర్మన్‌లు

విశాలాంధ్ర -ఆలూరు: పట్టణంలో మూడు పాఠశాలలో వామ పక్షాలు బలపరచిన అభ్యర్థులను ఎస్ఎంసి వైస్ చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జరిగిన ఎస్ఎంసి ఎన్నికలో

ఆలూరు పట్టణంలో ఎంపిపి మెయిన్ స్కూల్‌లో సిపిఎం బలపరచిన మహిళ వైస్ చైర్మన్‌గా గౌసియ బీ, ఎంపిపి ఉర్దూ స్కూల్‌లో వైస్ చైర్మెన్‌గా షేకున్ బీ, జెడ్‌పి హై స్కూల్ (ఉర్దూ)లో సీపీఐ బలపరచిన వైస్ చైర్మన్‌గా షభానను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

విశాలాంధ్ర-తుగ్గలి: మండల వ్యాప్తంగా గురువారం రోజు జరిగిన విద్యా కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలలో దాదాపుగా అధికార టీడీపీ అభ్యర్థులు విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల వ్యాప్తంగా 66 ప్రభుత్వ పాఠశాలలో పెండేకల్ ఎస్సీ కాలనీకు సంబంధించిన ఎంపీపీ స్కూల్ నందు, ముక్కెళ్ల లో ప్రాథమికోన్నత పాఠశాల యందు ప్రాథమికోన్నత పాఠశాలల యందు విద్యా కమిటీ చెర్మెన్‌గా ఎన్నికలు వాయిదా పడినట్టు మండల ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు తెలియజేశారు. మండలంలోని మిగతా 64 పాఠశాలలో ప్రశాంతంగా చెర్మెన్, వైస్ చెర్మెన్‌ల ఎన్నికలు సజావుగా జరిగాయని ఎంఈఓ తెలియజేశారు. తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చెర్మెన్‌గా కుమ్మరి రంగస్వామి, వైస్ చెర్మెన్‌గా సరోజ, కేజీబీవీ పాఠశాల విద్యా కమిటీ చెర్మెన్‌గా పద్మావతి, వైస్ చెర్మెన్‌గా సరస్వతి, బొంది మడుగుల జెడ్పీ హైస్కూల్ చైర్మెన్‌గా సీపీఐ సెక్షవాలి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, రాతన జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చెర్మెన్ హుస్సేన్ పీరా, వైస్ చెర్మెన్ నాగరాజు, గిరిగెట్ల ఎంపీపీఎస్ పాఠశాల చెర్మెన్‌గా అరవ నాగేంద్ర, అమీనాబాద్ ఎంపీపీఎస్ పాఠశాల చెర్మెన్

ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు

గువ్వల రంగస్వామి, జొన్నగిరి హై స్కూల్ విద్యా కమిటీ చెర్మెన్ మిద్దె రవి, వైస్ చెర్మెన్‌గా రంగాదేవి, రాంపురం పాఠశాల చెర్మెన్ పురుషోత్తం, వైస్ చెర్మెన్‌గా ఈరమ్మ, ఎర్రగుడి పాఠశాల విద్యా కమిటీ చెర్మెన్ రేణుక, శభాష్ పురం పాఠశాల విద్యా కమిటీ చెర్మెన్ తలారి నారాయణ స్వామి, మామిళ్ళకుంట విద్యా కమిటీ చెర్మెన్ బల రాముడు, ఎల్లమ్మ గుట్ట తాండ విద్యా కమిటీ చెర్మెన్ శివ

విద్యా కమిటీ చెర్మెన్ ఈశ్వరయ్య, కేపీ గుడిసెల విద్యా కమిటీ చెర్మెన్ సురేష్, పగిడిరాయి జడ్పీ హై స్కూల్ విద్యా కమిటీ చెర్మెన్ గుండమయ్య, ఎంపీపీఎస్ స్కూల్ చెర్మెన్ తిమ్మప్ప, రాతన ఆశ్రమ పాఠశాల విద్యా కమిటీ చెర్మెన్ రాణి, వైస్ చెర్మెన్‌గా లక్ష్మీలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు తెలియజేశారు. విద్యా కమిటీ చైర్మన్‌ల గెలుపొందిన అభ్యర్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీర్మాన పత్రాన్ని అందజేశారు.

శంకర్ నాయక్, దిగివచింతల కొండ విద్యా కమిటీ చెర్మెన్ షేక్షావలి, చెన్నంపల్లి విద్యా కమిటీ చెర్మెన్ తలారి సుధాకర్, ఉప్పర్లపల్లె విద్యా కమిటీ చెర్మెన్ టైలర్ కంబగిరి, పెండేకల్లు ఆర్ఎస్ విద్యా కమిటీ చైర్మన్గా అమీనా, వైస్ చెర్మెన్‌గా చక్రవర్తి, రోళ్లపాడు తండా విద్యా కమిటీ చెర్మెన్ లక్ష్మనాయక్, లంకాయ పల్లి విద్యా కమిటీ చెర్మెన్ రాజు, రామలింగయ్య పల్లి గెలుపొందిన విద్యా కమిటీ చెర్మెన్‌లను నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విద్యా కమిటీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుగ్గలి, జొన్నగిరి పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

కామ్రేడ్ ఒ.బాల నాగన్నకు ఘన నివాళులు

విశాలాంధ్ర - ఆదోని : సీపీఐ సీనియర్ నాయకులు కీర్తిశేషులు కామ్రేడ్ ఒ.బాల నాగన్న 13వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శి

ఎస్.సుదర్శన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే అజయ్ బాబు,సీనియర్ నాయకులు కే లక్ష్మిరెడ్డి, జిల్లా సమితి సభ్యులు టీ.వీరేష్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు, ప్రధాన కార్యదర్శి బి వెంకన్న మాట్లాడారు. కొతారి స్పిన్నింగ్ మిల్లులో కార్మికునిగా పనిచేస్తూ కార్మిక సమస్యలపై నిరంతరము పోరాటాలు చేస్తూ కార్మిక సమస్యలు పరిష్కరిస్తూ ఆ క్రమంలోనే ఏఐటియుసి సంఘాన్ని ఏర్పాటు చేశారని పెత్తందారులకు వ్యతిరేకంగా నిలబడి కార్మికుల సంక్షేమం కొరకు నిరంతరం పోరాటాలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. కీర్తిశేషులు కమ్యూనిస్టు ఆంజనేయులు నాయకత్వంలో భారత కమ్యూనిస్టు పార్టీగా బాధ్యతలు తీసుకొని ఆదోనిలో సిపిఐ ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వైటి భీమేష్, సిపిఐ నాయకులు మదిరి ఎల్లప్ప, మరాఠీ గేరి నాగరాజు, ఉసేని, శ్రీనివాసులు, షేక్షావలి, గోవిందు హనుమంతు తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రశాంతంగా స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలు

విశాలాంధ్ర- కల్లూరు: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను స్కూల్ కమిటీ చైర్మన్‌లుగా ఎన్నుకునే కార్యక్రమం మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని అర్బన్, రూరల్ ప్రాంతాలలోని

ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 78 స్కూల్లో కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకునే కార్యక్రమం ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీ నాయకులు స్వతంత్ర అభ్యర్థులు సిపిఎం, సీపీఐ తదితర పార్టీలకు చెందిన అభ్యర్థులు కూడా స్కూళ్లలో చైర్మన్ పదవి కోసం పోటీపడ్డారు. కొన్నిచోట్ల ఏకగ్రీవం కాగా మరికొన్ని చోట్ల పాతవారికి చైర్మన్ పదవులు కట్టబెట్టారు. మరికొన్ని ఊర్లలో కొత్తవారికి చైర్మన్ వైస్ చైర్మన్ పదవులు కట్టబెట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు మండల ఎంఈఓ శ్రీనివాసులు ఉలిందకొండ ఎస్సై నరేష్, నాగలాపురం ఎస్ఐ లు ప్రత్యేక పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక కొన్ని ఆటుపోట్లు నడుమ పోటాపోటీగా జరిగాయని అయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ఆయా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను ఎన్నికల అధికారులుగా నియమించి వారి ద్వారా పిల్లల తల్లిదండ్రులు చేతులెత్తి ఓటింగ్ వేయడం జరిగిందని, ఎన్నికైన అభ్యర్థులకు చైర్మన్ వైస్ చైర్మన్‌లుగా గుర్తించడం జరిగిందిని పేర్కొన్నారు.

ఉర్దూ పాఠశాల కమిటీ చైర్మన్‌గా సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని ఉర్దూ పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో భారత కమ్యూ

నిస్టు పార్టీ శాఖ సమితి సభ్యులు రెడ్డి ఇర్ఫాన్ పటేల్‌ను తల్లిదండ్రులు ఉర్దూ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందజేసి, వారిచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రైతులు సాగు చేస్తున్న పంటలను ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా పథక సంచాలకులు ఉమాదేవి సూచించారు. గురువారం పత్తికొండ, హెూసూరు గ్రామాలలో రైతు సేవ కేంద్రాలను తనిఖీ చేసి ఈ పంట నమోదు, సూక్ష్మ సేద్య పరికరాలు రాయితీపై తీసుకున్న రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు సేవ కేంద్రాలలో సూక్ష్మ సేద్యం సంబంధించిన డ్రిప్, స్ప్రింక్లర్ లు రాయితీ పై పొందేందుకు రైతుల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సహాయ సంచాలకులు మోహన విజయకుమార్, మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు మండలంలోని దేవనబండ, నలకదొడ్డి, చిన్నహుల్తి, పుచ్చకాయల మాడ గ్రామాల్లో రైతులు సాగుచేసిన పత్తి, వేరుశనగ, కంది, ఆముదం పంటలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 15 లోపల ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రియాజ్, విఏలు సూర్య ప్రకాశ్ రెడ్డి, ప్రవళిక, వాణి ఉమలత పాల్గొన్నారు.

మండల విద్యాభివృద్ధికి పాఠశాల కమిటీ కృషి చేయాలి

విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలో మద్దికెర, పెరవలి, అగ్రహారం, ఎడవలి వివిధ గ్రామాలలో నూతనంగా ఏర్పడిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాలల కమిటీ చైర్మన్‌లు ఆయా పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనంజయుడు యాదవ్ సూచించారు. గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో నూతనంగా మండల కమిటీలను నియమించి నూతనంగా ఎన్నికైన పాఠశాల కమిటీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాల కమిటీలను నియమించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధి లక్ష్యంగా పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యతలను గుర్తించి వారికి బాధ్యతలను అప్పగించడం సంతోషకరమన్నారు. మండల స్థాయి నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న అన్ని పాఠశాలలకు చైర్మన్‌ల ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. గురువారం మండల వ్యాప్తంగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా కమిటీ ఎన్నికలలో దాదాపుగా అధికార టీడీపీ అభ్యర్థులు విద్యా కమిటీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్

గాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల వ్యాప్తంగా మొత్తం 46 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కొత్తకోట, సింగవరం, కంబద హాల్ లోని రెండు పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. బురాన్ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చైర్మన్‌గా బి.వెంకటేష్, సి.బెళగల్ ఉన్నత పాఠశాలకు చైర్మన్‌గాఎం గోవిందు, సంఘాల జిల్లా పరిషత్తు పాఠశాల చైర్మన్‌గా హెచ్ వెంకటేష్ ముడుమాల పాఠశాలకు చైర్మన్‌గా నరసింహులు, ఆయా గ్రామాల్లో పాఠశాలల చైర్మన్‌లుగా ఎన్నికయ్యారు. ఆయా గ్రామాలలో విద్యా కమిటీ చైర్మన్‌లు ఎన్నికైన వారిని పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

చైర్మన్‌గా సీపీఐ నాయకులు మధు ఎన్నిక

విశాలాంధ్ర - కృష్ణగిరి : మండలంలోని కటారుకొండ గ్రామం ఎంపీ పీ స్కూల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ సిపిఐ సభ్యుడు చాకలి మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మధును గ్రామ సర్పంచ్ నక్కి లెనిన్ బాబు, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, కృష్ణగిరి

సీపీఐ మండల కార్యదర్శి ఖలీల్ బాష, సిపిఐ సీనియర్ నాయకులు వెంకట్ రాముడు, కోరి బజారి, చిన్న మాదులు, దయాల లక్షమన్న గొర్రెల సొసైటీ చైర్మన్ ఆదినారాయణ, చకలి కిష్టయ్య, నక్కి పుల్లయ్య, కవింద్ర, ఎల్లేష్, హరిజన రాజు తదితరులు అభినందించారు.

క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలి: డా.శంకర్ శర్మ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ఒలంపిక్ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని వర్ధమాన క్రీడాకారులు రాణించాలని గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్య నిపుణులు డాక్టర్ శంకర్ శర్మ పిలుపునిచ్చారు. గురువారం

స్థానిక ఆదర్శ విద్యా మందిర్ మైదానంలో జిల్లాస్థాయి రగ్బీ అంతర్ పాఠశాలల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అధిక జనాభా ఉన్న యువతకు కొదవ లేదన్నారు. కానీ ఒలంపిక్స్‌లో చాలా వెనుకబడి ఉండటం దురదృష్టకరమని ఆయన వాక్యానించారు. ఒలంపిక్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని ఆటల్లో పోటీపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి బి రామాంజ నేయులు, హాకీ సంఘం కార్యదర్శి దాసరి సుధీర్, రెడ్మీ సంఘం ప్రతినిధులు మహబూబ్ సుభాని, సుమంత్, నాగ శ్రీనివాసులు, సురేంద్ర,శ్రీకాంత్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూస్తాం

విశాలాంధ్ర-హెూళగుంద : ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూస్తామని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. విద్యుత్ కార్యాలయం వద్ద మెయిన్ పైప్‌లైన్ లీకేజ్ ఉండడంతో గురువారం మరమ్మతు చేశారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రూ.30 వేలతో పైప్ లైన్ మరమ్మతు చేసి ప్రజలకు తాగునీరు అందిస్తామన్నారు. ప్రజలు తాగునీటిని వృధాగా చేయొద్దని పొదుపుగా ఉపయోగిస్తే భవిష్యత్తుకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. గ్రామంలో ఎక్కడైనా పైపు లీకేజీలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరమ్మత్తు చేస్తామని స్పష్టం చేశారు. సర్పంచ్ చలువాది రంగమ్మ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి చేపట్టామని పేర్కొన్నారు.

దిశ ఒన్ స్టాప్ కేంద్రంను సందర్శించిన న్యాయమూర్తి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం నగరంలోని స్థానిక దిశ ఒన్ స్టాప్ కేంద్రంను తనిఖీ చేశారు. కార్యాలయానికి సంబంధించిన రిజిస్టంలను పరిశీలించి అక్కడ ఉన్న మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించడమైంది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మహిళా చట్టాలు, లీగల్ సర్వీసెస్ అక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొనారు.

పాఠశాలల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర -పత్తికొండ: ప్రభుత్వ పాంశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని మగ్రోపేట పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నెట్టి

కంటయ్య, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మైమూన్‌లు తెలిపారు. గురువారం పత్తికొండ పట్టణంతో పాటు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్లను ఎంపిక చేయడం జరిగింది. పత్తికొండలో మగ్రో పేట పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎంపీపీ సెంట్రల్ స్కూల్ వైస్ చైర్మన్‌గా సిపిఐకి చెందిన నల్లమల రామాంజనమ్మ, మండలంలోని దూదేకొండ ఎంపీపీ స్కూల్ వైస్ చైర్మన్‌గా సీపీఐకి చెందిన రంగమ్మలు ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగింది.

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే ఆటోలపై చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు క్రైం : నగరంలో రోడ్డుపై అడ్డం గా ఆటోలను నిలిపి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పి.గౌతమి హెచ్చరించారు. కర్నూలు ట్రాఫిక్ సిఐ పి.గౌతమి ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుండి కర్నూలు ఆర్టీసీ బస్సు స్టాండ్, బళ్లారి చౌరస్తా దగ్గర ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆటోలను రోడ్డు మీద పెట్టడం వలన ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున, ప్రజల నుండి అందిన ఫిర్యాదుల మేరకు ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు సీఐ తెలి పారు. ఆటో డ్రైవర్‌లకు లైసెన్స్ ఆటోలకు సంబంధించిన డాక్యు మెంట్లను పరిశీలించారు. ఆటోలను రోడ్డు మీద ఆపి ఉంచడం వలన ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రజలు తీవ్రంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించవద్దు అని కౌన్సిలింగ్ చేసి లైసెన్స్, డాక్యుమెంట్స్ సరిగా లేని ఆటోలను ట్రాఫిక్ పిఎస్‌కు తరలించారు. ఆటోలపై ఎంవి యాక్ట్ ప్రకారం ఫైన్ వేస్తామని తెలిపారు.

బళ్లారి రోడ్డును హైవేగా మార్చాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు - బళ్లారి రోడ్డును హైవేగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. గురువారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయన్ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. మంత్రాలయం నుంచి బళ్లారికి వెళ్లే 167 జాతీయ రహదారి పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. ఈ కీలకమైన మార్గాన్ని ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. కర్నూలు నుంచి బళ్లారికి హైవే ఏర్పాటు చేయాలని, ఈ రహదారి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వాణిజ్యం, పర్యాటకం, ప్రాంతీయ అభివృద్ధిని సులభతరం చేస్తుందని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని ఎంపి నాగరాజు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 09, ఆగష్టు 2024

విద్యా కమిటీ ఎన్నికల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండరాదు

విశాలాంధ్ర - కోడుమూరు: మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు రాజకీయ జోక్యం లేకుండా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి కోరారు. ఈ మేరకు గురువారం ఉదయం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారిణి వసంత లక్ష్మికి మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ విద్యా కమిటీ ఎన్నికల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండరాదని, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని ఎంఈఓ ను కోరారు. ఎన్నికల సందర్భంగా అక్కడక్కడ ఘర్షణలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని, ఎన్నికలకు రాజకీయ నాయకులను దూరంగా ఉంచాలని, సంస్థాత్మకమైన పాఠశాలల గురించి మండల విద్యాధికారిని దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అల్తాఫ్, వీరాంజనేయులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30లోగా పురోగతి సాధించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఆస్పిరేషనల్ జిల్లా, బ్లాకులకు సంబంధించిన ఇండికేటర్స్‌లో సెప్టెంబర్ 30లోపు పురోగతి సాధించాలని నీతి అయోగ్ సిఈఓ బివిఆర్ సుబ్రమణ్యం అన్ని రాష్ట్రాల జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం ఢిల్లీ నీతి అయోగ్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని రాష్ట్రాల జిల్లా కలెక్టర్లతో ఆస్పిరేషనల్ బ్లాక్‌కు సంబంధించిన వివిధ అంశాలపై నీతి అయోగ్ సిఈఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నీతి అయోగ్ సిఈఓ మాట్లాడుతూ దేశంలోని వెనుకబడిన మండలాలను అభివృద్ధి చేయడం కోసం 500 మండలాలను ఎంపిక చేయడం జరిగిందని, వీటిని అభివృద్ధి చెయ్యడం కోసం ఆస్పిరేషనల్ బ్లాక్స్ అనే కార్యక్రమం నీతి అయాగ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మండలాల్లో అభివృద్ధి చేయడం కోసం 39 ఇండికేటర్స్‌ను ప్రవేశ పెట్టి వంద శాతం పురోగతి సాధించాలనేది కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. అందుకు 39 ఇండికేటర్స్‌లో మొదటిగా 6 ఇండికేటర్స్ ఎంపిక చేసి సంపూర్ణత అభియాన్ అనే కార్యక్రమం ద్వారా 3 నెలలలోపు ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి వారిని రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. డయాబిటీస్, హైపర్టెన్షన్‌ను పూర్తి స్థాయిలో స్క్రీనింగ్ చేయాలన్నారు. ఐసిడిఎస్‌కు గర్భిణీ స్త్రీలకు సంబంధించి వంద శాతం టేక్ హెూం రేషన్ అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో సాయిల్ హెల్త్ కార్డ్స్ అందజేయాలన్నారు. డిఆర్డిఎకు సంబంధించి ఉన్న గ్రూపులకు సంబంధించి అర్హులైన వారికి రివాల్వింగ్ ఫండ్స్ అందజేయాలన్నారు. ఈ ఇండికేటర్స్‌కు సంబంధించి సెప్టెంబర్ 30వ తేదిలోపు పురోగతి సాధించాలన్నారు.

అక్రమంగా తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : డోన్ మండలంలోని చిన్న మల్కాపురం సర్వే నెంబరు 285, 256, 288, పెద్ద మల్కాపురం సర్వేనెంబర్ 100లో అక్రమంగా డోలమేట్, చిన్న డోలమెంట్, ముజే చిప్స్ తవ్వకాలు చేపడుతున్నట్లు గురువారం సమాచారం రావడంతో ఆ ప్రాంతాన్ని తనిఖీలు చేపట్టామని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ విలేకరులకు తెలిపారు. ఈ తనిఖీల్లో అక్కడ ఉన్న వారిలో పేర్లను గుర్తించడం జరిగిందని, వారిపైన చర్యలు తీసుకోవాలని డోన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన విలేకరులకు తెలిపారు. ఈ తనిఖీలో విజిలెన్స్ రాయల్టీ నవీన్, రాయల్ టీ ఇన్స్పెక్టర్ మురహరి, సిబ్బంది పాల్గొన్నారు.

కన్నడ మెయిన్ పాఠశాల చైర్మెన్‌గా మల్లికార్జున

విశాలాంధ్ర - హెూళగుంద : కన్నడ మెయిన్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్‌గా కుడ్లూరు మల్లికార్జున, ఉప చైర్మన్గా వై లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని హెడ్మాస్టర్ వై హనుమంతు తెలిపారు. గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొని చైర్మెన్, ఉప చైర్మెన్ ఎన్నికను హెడ్మాస్టర్ వై.హనుమంతు నిర్వహించారు. హెడ్మాస్టర్ హనుమంతు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్, ఉప చైర్మెన్ కమిటీ సభ్యులు విద్యార్థుల సమస్యలను తీర్చాలని విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మెన్, ఉప చైర్మెన్‌లకు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఎస్సై పెద్దయ్య నాయుడు పోలీస్ బందోబస్తు చేపట్టారు. ఎన్నికల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, వైకాపా నాయకులు, ప్రజా సంఘాల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన నాగుల చవితి పండుగ

విశాలాంధ్ర - హెూళగుంద : నాగప్ప కట్ట, తహశీల్దార్ కార్యాలయం ముందున్న నాగదేవతో పాటు అన్ని గ్రామాల్లో నాగదేవతకు భక్తులు పాలు పోసి నాగుల చవితి పండుగను ఘనంగా జరిపారు. మహిళలు నాగదేవతకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. పండుగ సందర్భంగా నాగప్ప కట్టలు భక్తులతో కిటకిటలాడాయి. తహశీల్దార్ కార్యాలయం ముందున్న నాగప్ప కట్ట వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. నాగుల చవితి పండుగ సందర్భంగా నాగప్ప కట్టాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

నగరపాలక సాంకేతిక వెలుగులు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో విద్యుత్ దీపాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలో దాదాపు 25 వేల వీధి దీపాలు ఉన్నాయని, వాటికి అనుసంధానంగా 986 సిసిఎంఎస్ బాక్సులు ఉన్నాయన్నారు. ఒకొక్క సిసిఎంఎస్ బాక్సు కింద 100 నుండి 200 వరకు వీధి దీపాలు ఉంటాయన్నారు. వీటన్నింటినీ ఆన్లైన్ మానిటరింగ్ సిస్టం పరిధిలోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించామని కమిషనర్ పేర్కొన్నారు. దీని ద్వారా మరమ్మతులకు గురైన వీధి దీపాలను వేగంగా గుర్తించవచ్చని, తద్వారా తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకువచ్చన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చి, పరిష్కారం చేసే ప్రక్రియ జాప్యం జరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కాగా, దీనికి సంబంధించి గురువారం ఎమినిటీస్ సెక్రెటరీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కమిషనర్, వాటేజ్‌ల వారీగా వీధి దీపాల వివరాల సర్వేను వెంటనే ప్రారంభించి రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో సిబ్బంది ఓఎంఎస్ సర్వేను గురువారం నుంచే ప్రారంభించారు.

జాతీయ సమితి సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర -అవుకు: కార్మిక వర్గం కోసం నిరంతరం పోరాడే ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ అవుకు మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగాంజనేయులు, బాల ఉసేని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1,2,3వ తేదీలలో విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ నందు జరుగనున్న ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనానికి తరలివచ్చి జయప్రదం చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని, బ్యాంకింగ్, బీమా, రైల్వే, టెలికం అన్నింటిలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారని అన్నారు. దీనివల్ల ధనిక పేద అంతరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో అంగన్వాడి, మున్సిపల్ రంగాలలో అనేక పోరాటాలు చేసి ప్రభుత్వ నిర్బంధాలను తలదన్నే రీతిలో సమ్మె చేసి విజయవంతమయ్యామని అన్నారు. ఆ సమయంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మధ్యాహ్న భోజన పథకం, ఆశ, అంగన్వాడి, స్కూలు స్కావెంజర్లపై రాజకీయ దౌర్జన్యం చేస్తున్నారని వీటిని ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామని అన్నారు. అనంతరం జాతీయ సమితి సమ్మేళనాల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోను, ఆలీ, మహేష్, చిన్నమ్మ, సాల్మన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణం రహమత్ నగర్ యూనియన్ బ్యాంక్ వక్కన ఏహెచ్‌కె క్లినిక్ నందు డాక్టర్ ఎ.షఫిఖాన్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మంచినీటి కాలుష్యం వల్ల జాగ్రత్తగా ఉండాలని, తమ క్లినిక్ నందు ఎక్కువగా చిన్నపిల్లలకు వైరల్ హెపటైటిస్ కాలేయ సమస్య వలన ఇబ్బంది పడుతూ ఉన్నారని అన్నారు.వ్యాధి లక్షణాలు ముఖ్యంగా వాంతులు రావడం, విరేచనాలు, కళ్ళు పసుపు పచ్చ గా మారడం, మూత్రము పసుపు పచ్చగా రావడం జరుగుతుంది. వైరల్ హెపటైటిస్ సోకకుండా ముందు జాగ్రత్తగా నీటిని వేడి చేసి చల్లార్చి తాగవలెను, చేతులు సబ్బుతో కడిగి పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధి ఒకరి నుండి మరొకరికి సోకకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన పత్తికొండలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని ఏబీవీపీ మాజీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ నాయుడు, బాగ్ కన్వీనర్ అశోక్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఏబీవీపీ నాయకులు ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ ప్రాంత విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న పత్తికొండలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాల, పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా మాజీ కో కన్వీనర్ నరేష్, నాయకులు కార్తీక్, వినోద్, రాజశేఖర్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధి కృషి

విశాలాంధ్ర - ఆలూరు: నూతనంగా ఏర్పడిన ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఉన్నంత పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్, ఏపీ మోడల్ స్కూల్. పాఠశాలల కమిటీ చైర్మన్‌లు ఆయా స్కూల్ విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మండలంలో గురువారం ప్రభుత్వ పాఠశాలలో నూతన కమిటీలు నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్లు, వైస్ చైర్మన్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నియమించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యాభివృద్ధికి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు బాధ్యతలను గుర్తించి వారికి బాధ్యతలను అప్పగించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కోమలాదేవి, ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు వారి సిబ్బంది విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన సివిల్ కోర్టు జడ్జి

విశాలాంధ్ర - కృష్ణగిరి: క్రిష్ణగిరి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను డోన్ సివిల్ కొట్ జడ్జి తుంగమణి గురువారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాల గదలను, వంటశాలను, బాత్రూంలను, కాంపౌండ్ వాల్‌ను తనిఖీ చేసి విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ మౌలిక వసతులు ఏవిధంగా ఉన్నాయని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ పాఠశాల అడ్వైజర్ కమిటీ చైర్మన్‌గా తనను నియమించడం జరిగిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు కస్తూర్బా పాఠశాలలో మౌలిక వసతులు ఏవిధంగా ఉన్నాయి, విద్యార్థులకు ఉపాధ్యాయులు ఏవిధంగా బోధిస్తున్నారని, వాటి వివరాలను పంపాలని కోర్టు ఆదేశించడంతో ఆ విషయంపై తెలుసుకోవడానికి వచ్చాను అన్నారు. పాఠశాల స్థితిగతుల గురించి ఫోటోలను నివేదికను హైకోర్టుకు పంపాలన్నారు. ప్రస్తుతం కాంపౌండ్ వాల్ పెంచాలని విద్యార్థులు కోరారు అన్నారు. కస్తూరిబాలో అన్ని మౌలిక వసతులు బాగానే ఉన్నట్లు ఆమె తెలిపారు. కస్తూరిబా ప్రిన్సిపల్ చైతన్య ప్రవంతి ఉపాధి సిబ్బంది తదితరులు ఉన్నారు.

వైసీపీ కంచుకోటకు బీట్లు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని వైసీపీ మంచి పట్టు ఉన్న గ్రామాలలో బిజెపి పాగ వేసేందుకు అహర్నిశలు శ్రమిస్తుంది. గురువారం మండలంలోని ఆరెకల్ గ్రామంలో వైసీపీకి చెందిన కీలకమైన నాయకులు మాజీ సర్పంచ్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి చేతుల మీదుగా పార్టీ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. సుదీర్ఘ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ హయాం నుంచి ప్రస్తుత వైసీపీకే మంచి పట్టున గ్రామంగా ఆరెకల్ పుదుదు పోసుకుంది. ఈనాటి దాక ప్రత్యర్థి పార్టీలైన టీడీపీ జనసేన,బిజెపి పార్టీలకు స్థానిక ఎన్నికలలోనూ శాసనసభ పార్లమెంటు ఎన్నికలలోను మెజార్టీ వచ్చిన దాఖలాలు చూడలేదు. 2019 నుంచి 2024 దాకా వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అనుచరులు,సాటి అగ్రవర్ణాల కులస్తులు చేసిన దౌర్జన్యాలకు, దందాలకు, అఘాయిత్యాలకు బడుగు, బలహీన వర్గాల ప్రజలు విసిగి చెంది పార్టీ మారే స్థితికి తీసుకువచ్చారంటే వారి పనితీరు ఏ విధంగా ఉంటుందో ఊహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2024లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పార్థసారథి వాల్మీకిని నియమించడంతో గత అధికార పార్టీలకు ఎదురొడ్డి 120 ఓట్ల మెజార్టీ కైవసం చేసుకోవడం జరిగింది. అరేకల్ గ్రామంలో భవిష్యత్తులో వైసీపీకి స్థానం దక్కే పరిస్థితులు కనిపించడం లేదు.బిజెపి సిద్ధాంతాలు నచ్చి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి సమక్షంలో పార్టీలో చేరినట్లు ఆరెకల్ గ్రామం మాజీ సర్పంచ్ నాగిరెడ్డి తెలిపారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అండగా నిలుస్తుంది అన్న నమ్మకంతో దాదాపు 100 కుటుంబాలతో పార్టీలో చేరినట్లు చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నదండలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని, గ్రామ అభివృద్ధి విషయంలో రాజీలేని పోరాటం చేయడం జరుగుతుందని మీడియాకు తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అభివర్ణించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, భగవంతు,గోవిందరెడ్డి, దొడ్డయ్య, వాలంటీర్లు నాగన్న, వీరాంజనేయులు దాదాపు 100 కుటుంబాలు నాయకులు పార్టీలో చేరాయి.

వీరభద్ర గౌడ్ సహకారంతో పాఠశాల అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర- హెూళగుంద : జిల్లా పరిషత్ హై స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మెన్‌గా కే ద్వారకనాథ్, ఉప చైర్మెన్‌గా ఏ చిట్టెమ్మలు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని హెడ్మాస్టర్ ఎన్ఎండి నజీర్ అహ్మద్ తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ 15 కమిటీ సభ్యులను ఉత్కంఠ నెలకొన్నా చివరకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కే ద్వారకానాథ్‌ను మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, నాయకులు డిఎస్ బాష, రాము, మంగయ్య తదితరులు శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ద్వారకనాద్‌ను మేళతో పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా చైర్మన్ ద్వారకనాథ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ కూటమి నాయకులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజల మద్దతుతో పాఠశాల అభివృద్ధి చేస్తానన్నారు. విద్యార్థులు ఏ సమస్య వచ్చిన తీర్చడానికి సిద్ధంగా ఉంటానని విద్యాభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని స్పష్టం చేశారు. నూతన కమిటీ చైర్మన్ ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు, కూటమి నాయకులకు, ప్రజలకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నజీర్ అహ్మద్, బిజెపి జనసేన మండల కన్వీనర్లు ప్రసాద్, అశోక్, మాజీ మండల టీడీపీ కన్వీనర్ పి.వీరన్న గౌడ, మోయిన్, డీఎస్ బాష, అబ్దుల్ సుభాన్, జుమ్మా సలీం, అత్త ఉర్రహ్మాన్ ఆదం, పంపాపతి, అంజి, మురళీధర్, శాలి మహబూబ్ బాష, శాలి షబ్బీర్, ఎర్రి స్వామి, దిడ్డి వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు జకానాచారి, చిదానంద, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఎస్సై పెద్దయ్య నాయుడు పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

పాఠశాల కమిటీ విద్యాభివృద్ధికి కృషి చేయాలి : టీడీపీ

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : నూతనంగా ఏర్పడిన ప్రాథమిక పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల కమిటీ చైర్మెన్‌లు ఆయా పాఠశాల లో విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని టీడీపీ మండల అధ్యక్షులు ఉల్లిగయ్య సూచించారు. గురు వారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో నూతనంగా మండల కమిటీలను నియమించారు. సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాఠశాల కమిటీ చైర్మన్‌లు , వైస్ చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాఠశాల కమిటీలను నియమించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధి లక్ష్యంగా పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యతలను గుర్తించి వారికి బాధ్యతలను అప్పగించడం సంతోషకర మన్నారు. చైర్మన్లు కాక తల్లిదండ్రుతమ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. నాయకులు వెంకటపతి రాజు, సతీష్ ,డాక్టర్ రాజానందు, గోవిందు, జనసేన మండల అధ్యక్షులు రామాంజనేయులు, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు భూముల బిల్లును కేంద్రం వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : వక్ఫ్ బోర్డు భూముల ప్రతిపాదన బిల్లును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో పెట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 40 సవరణలు చేయడానికి బిల్లు పెట్టారని మోడీ దేశంలో అతిపెద్ద భూ విస్తరణ కలదని రక్షణశాఖ, భారత రైల్వేల తర్వాత వక్ఫ్ బోర్డ్ ఆస్తులు పెద్దవని రక్షణ శాఖ భూములు రైల్వే ఆస్తులు తీసుకోవడానికి బిల్లు పెడతారా అని ప్రశ్నించారు. అలాంటప్పుడు వక్ఫ్ బోర్డు విషయంలో ఇలాంటి ఆలోచన ఎందుకు వచ్చిందని, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెట్టడానికి పూనుకున్నారని మీకు ఎన్నికలప్పుడు మాత్రమే ఇలాంటివి గుర్తుకు వస్తాయని మీ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని భారత దేశంలో లక్షల కోట్ల విలువ చేసే వక్ఫ్ బోర్డు భూములను ఏమీ చేయదల్చుకున్నారని ప్రశ్నించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ నూర్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులు అక్బర్ చక్రవర్తి కాలం నుండి అమలులో ఉన్నాయన్నారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్ మాట్లాడుతూ అక్రమంగా స్వాధీనం చేసుకొని కొంతమంది వ్యాపారవేత్తలకు లాభం చేకూర్చడానికి ఈ చట్టం తీసుకురావడం జరిగిందని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇండియా కూటమి ముఖ్య నాయకులు ఈ బిల్లును వ్యతిరేకించారని అందువల్ల ఇలాంటి బిల్లులు గత పదేళ్లలో ఎప్పుడు జరగలేదన్నారు.డిసిసి ఉపాధ్యక్షులు బి.బతుకన్న, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖాద్రి భాష మైనార్టీ సెల్ సిటీ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ డిసిసి సెక్రెటరీ అబ్దుల్ హై మైనార్టీ సెల్ సెక్రెటరీ వసిబాషా ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్య కమిటీ ఎన్నికల హెూరాహెూరి పోరులో ఎమ్మెల్యే వర్గానిదే పైచేయి

విశాలాంధ్ర -నంది కొట్కూరు: నియోజకవర్గ విద్యాకమిటీ ఎన్నికల హెూరా హెూరీ పోరులో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య వర్గానిదే పైచేయి సాధించడం జరిగింది. నియోజకవర్గంలోని దాదాపు 90 శాతం పాఠాశాలలలో ఎమ్మెల్యే వర్గానికి చెందిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. పగిడ్యాల, జూపాడుబంగ్లా, నంది కొట్కూరు, మిడుతూరు, కొత్తపల్లి, పాములపాడు మండలంలో అత్యధికంగా ఎమ్మెల్యే వర్గం వారే చైర్మన్‌గా ఎన్నికయ్యారు. నందికొట్కూరు పట్టణంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి. ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదేశాల మేరకు శుక్రవారం పాఠశాల విద్యా కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవముగా ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికల్లో విజయానికి కృషిచేసిన 26వ వార్డు కౌన్సిలర్ మందాడి వాణి, వార్డు ఇంచార్జి రవీంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీంతో హౌసింగ్ బోర్డు ప్రాథమిక పాఠశాల, కోటా స్కూల్ మరియు. సిఎస్ఐ ఉన్నత పాఠశాల. ప్రాథమిక స్కూల్ పాఠశాలలో చైర్మన్‌లు హౌసింగ్ బోర్డు స్కూల్ కమిటీ చైర్మన్ డి.శ్రీలత. వైస్ చైర్మన్ సి.రవికుమార్. సిఎస్ఐ స్కూల్ చైర్మన్ రమేష్ వైస్ చైర్మన్ కస్తూరి. సి ఎస్ ఐ ప్రాథమిక పాఠశాల. చైర్మన్ ఎం.పరమేష్. వైస్ చైర్మన్ ఆంజనేయులు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు జడ్పీ పాఠశాలతో పాటు మూడు ఎంపీపీ పాఠశాలల చైర్మన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బ్రాహ్మణకొట్కూరు జడ్పీ పాఠశాల చైర్మన్ గా కట్టుబడి పుల్లన్న , కొణిదెల జడ్పీ పాఠశాల చైర్మన్‌గా కొంగర శ్రీనివాసులు, వైస్ చైర్మన్‌గా రూప, నందికొట్కూరు పట్టణంలో 15వ వార్డులో కౌన్సిలర్ కృష్ణవేణి, వార్డు ఇంచార్జి బ్రహ్మయ్య ఆచారి ఆధ్వర్యంలో నవీన్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

ప్రశాంతంగా స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలు

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని 9 జెడ్పీ హైస్కూల్‌లు, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా పూజారి తాయన్న, కేజీబీవీ పాఠశాలలో వెంకటలక్ష్మి, ఏపీ మోడల్ స్కూల్లో వీరి శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలో 53 పాఠశాలలకు గాను 50 పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన కమిటీ మెంబర్లు, చైర్మన్, వైస్ చైర్మన్‌లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు రాజేంద్రప్రసాద్, తిరుమలరావులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రాథమిక పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్‌లు ఆయా పాఠశాలలో విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు.

మండలంలో ప్రశాంతంగా ఎస్ఎంసీ ఎన్నికలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికలు ఎంపీడీఓ జనార్ధన్, ఎంఈఓలు సువర్ణల సునీయం, రామ మ్మూర్తి, ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. మండలంలో ప్రాథమిక పాఠశాలలు - 28, ప్రాథమికోన్నత పాఠశాలల-5, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు-8, ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంతో కలిపి మొత్తం 43 పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీలకు ఎన్నికలు జరిగాయి. అయితే ఇందులో 38 పాఠశాలల్లో ఎన్నికలు పూర్తయి ఎస్ఎంసీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎన్నిక పూర్తయింది. మిగిలిన 9 పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఎస్ఎంసీ కమిటీ సభ్యుల ఎన్నికలో టీడీపీ, వైసీపీ సానుభూతి పరులు నువ్వా నేనా అంటూ పోటీ పడడంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాయిదా వేశారు. హులికన్వి లో ఎంపీపీ పాఠశాల, హెచ్ మురవణిలో జెడ్పీ, ప్రాథమిక పాఠశాల (మెయిన్), (ఆదిఆంధ్ర), కంబళదిన్నె గ్రామంలో జెడ్పీ, ఎంపీపీ పాఠశాల (మెయిన్), (బీసీ), గవిగట్టు గ్రామంలో జెడ్పీ, ఎంపీపీ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇక్కడ వైసీపీ సానుభూతిపరులకు విజయ అవకాశాలు అధికంగా ఉండడంతో హెచ్ఎంలు అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ఎన్నికలను వాయిదా చేశారని వైసీపీ సానుభూతిపరులు ఆరోపించారు. పెద్ద కడబూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ఛైర్మన్‌గా దిట్టికాటి రామాంజనేయులు, కేజీబీవీలో ఛైర్మన్ గా ఉషారాణి, వైస్ ఛైర్మన్ గా తలారి మేరి, జెడ్పీ పాఠశాలలో ఛైర్మన్‌గా గుమ్మల స్వామిరాజు, ప్రాథమిక పాఠశాల (ఆదిఆంధ్ర) పాఠశాలలో ఛైర్మన్‌గా జె కిరణ్, ప్రాథమిక పాఠశాల (మెయిన్) లో ఛైర్మన్‌గా హనుమంతు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిన్నకడబూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఛైర్మన్ గా కంపాడు లక్ష్మన్న, వైస్ ఛైర్మన్ గా నాగమ్మ, గంగులపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఛైర్మన్ గా దూదేకుల చిన్న రంజాన్, రాగిమాన్ దొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఛైర్మన్‌గా ఉప్పర దేవీ, బసలదొడ్డి గ్రామ పాఠశాలలో ఛైర్మన్‌గా శ్రీరాములు, హనుమాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఛైర్మన్‌గా నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిన్నతుంబళంలో జెడ్పీ పాఠశాలలో ఛైర్మన్ గా వెంకటేష్, ప్రాథమిక పాఠశాలలో ఛైర్మన్ గా ఈరన్న, జాలవాడి గ్రామ పాఠశాలలో ఛైర్మన్ గా వడ్డే రాముడు, నౌలేకల్ గ్రామ పాఠశాలలో ఛైర్మన్ గా ఈడిగ లక్ష్మన్న గౌడ్, కల్లుకుంట గ్రామంలో జెడ్పీ పాఠశాలలో ఛైర్మన్‌గా ఈడిగ వీరేశమ్మ, వైస్ చైర్మన్‌గా కురువ గూళెప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో టీడీపీ సానుభూతిపరులే ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. వాయిదా పడ్డ పాఠశాలల్లో మాత్రమే టీడీపీ, వైసీపీ సానుభూతిపరులు మధ్య పోటీ నెలకొంది. ఈ కార్యక్రమంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, మంత్రాలయం నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు బాబురావు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు మీ సేవ అంజనేయులు, బొగ్గుల తిక్కన్న, తలారి అంజి, గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న, వీరేష్ గౌడ్, నౌలేకల్ అయ్యప్ప, నాగేష్, తాయన్న, నాగప్ప పాల్గొన్నారు.